క్లుప్తంగా

నేడు కారంచేడులో జగనన్న సురక్ష

కారంచేడు: మండలంలోని కొడవలివారిపాలెం, కారంచేడు-3 గ్రామ సచివాలయాల పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, తహసీల్దారు ఎస్ వెంకటరత్నంలు మంగళవారం సంయుక్త ప్రకటలో తెలిపారు. మండలంలోని కొడవలివారిపాలెం, కారంచేడు గ్రామాల్లోని రెండు గ్రామ సచివాలయాల వద్ద రెండు టీంల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పండ్ల తోటల పెంపకంతో లాభాలు

చీరాల టౌన్: పండ్లతోటల పెంపకంతో రైతులకు లాభాలు చేకూరుతాయని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం దాసు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పండ్ల తోటల పెంపకాలకు కావాల్సిన సమాచారం మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల ఫీల్డు అసిస్టెంట్ల వద్ద ఉందని, గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సన్నకార రైతులు, ఎస్సీ, ఎస్టీలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

చీరాల టౌన్: గ్రామీణ ప్రాంతాల్లోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీదేవి సూచించారు. మంగళవారం మండలంలోని ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలోని 14 సబ్ సెంటర్లలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున గ్రామాల్లోని చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యాలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తినాలని, నిల్వ ఉన్న ఆహారాన్ని తినవద్దన్నారు. సమావేశంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ అదాలత్

చీరాల అర్బన్: చీరాల డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి గురువారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ అదాలత్‌ను పట్టణంలోని పాపరాజుతోటలోని ఎస్‌జె రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కాజ సూర్యప్రకాష్ మంగళవారం తెలిపారు. చీరాల, వేటపాలెం, పర్చూరు సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

శింగరకొండ దర్శిని



ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం, అధిక శ్రావణ మాసం, స్వాతి నక్షత్రం ,అష్టమి తిథి, సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

- నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి
- జగనన్న సురక్షలో ఎమ్మెల్యే కరణం, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేశ్



తోటవారిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం, వెంకటేష్



చిన్నారి వైద్య ఖర్చులకు నగదు అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల టౌన్: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలోని సచివాలయం 1, 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం-1 పరిధిలో 10551, సచివాలయం-2 పరిధిలోని 5536 ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కరణం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నీ సామాజిక వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించడంతో పాటుగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి నిరంతరం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా వివిధ ధ్రువీకరణ పత్రాల మంజూరులో జిల్లాలో చీరాల మండలం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. తోటవారిపాలెం గ్రామం అభివృద్ధికి 2019 నుంచి 2023 వరకు రూ.2.85 కోట్లు నిధులు కేటాయించి ముందంజలో ఉంచామన్నారు. గ్రామ ప్రజలకు కావాల్సిన రోడ్డు, ప్రభుత్వ భవనాలు, మంచినీటి పైపులైన్లు, విద్యుత్ సమస్యల పరిష్కారం, సచివాలయ భవనం, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేశామన్నారు. అభివృద్ధికి చేయూతనందిస్తున్న సీఎం జగన్‌కు అందరూ అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మళ్లీ విజయం అందించాలని ఆయన కోరారు. వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వెంకటేశ్ మాట్లాడుతూ సీఎం జగన్ పేదల పక్షపాతిగా నిలిచి కష్టాలను తొలగిస్తున్నారన్నారు. ఓవైపు రాష్ట్రాభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. అన్నీ వర్గాల సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతనంగా ఎన్నికైన 15 మంది వలంటీర్లకు నియామక పత్రాలు అందించారు. గ్రామానికి చెందిన లక్ష్మితులసీ అనే చిన్నారికి కుక్క కరిచి తీవ్రంగా గాయపడటంతో మెరుగైన వైద్య సేవల కోసం తనసొంత నగదు రూ.50 వేలను వెంకటేశ్ బాధిత చిన్నారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖరరెడ్డి, తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బి. సాంబశివరావు, బి.మురళీ, వెంకటేశ్వర్లు, బాబు, సాంబశివరావు, కె.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఎంతో ప్రయోజనం చేకూర్చిందని తహసీల్దార్ పీ బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని ఇంకొల్లు 2, 4 సచివాలయాల పరిధిలో ఆదాయ ధ్రువీకరణ, 605 కుల ధ్రువీకరణ 594, ఆర్ఓఆర్-1బీ సర్టిఫికేట్‌లు 106, అడంగల్ కాపీలు 92 పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి, మార్కెటింగ్ ఏడీ రమేష్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, జేసీఎస్ కన్వీనర్ ఎస్‌కే మస్తాన్‌వలి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, డీటీ హౌసింగ్ ఏఈ, సర్పంచ్ ప్రసన్న, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 1323 సర్టిఫికెట్ల పంపిణీ

బల్లికురవ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షలో 1323 మందికి వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 సచివాలయాలు, 15 శివారు గ్రామాలోని ప్రజలకు ఆదాయ, కుల, ఆధార్ సవరణ, వివాహ ధ్రువపత్రాలు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రైస్‌కార్డులో సవరణలు, ఆరోగ్యశ్రీ కార్డులో చేర్పులు, 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న తహసీల్దార్ తదితరులు

విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో మెరుగైన ఆరోగ్యం



పీ.గుడిపాడులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



హెల్త్ క్లీనిక్ ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జే పంగులూరు: ప్రజందరికీ చేరువలో వైద్యం అందించడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మండలంలోని కొప్పరపాడు గ్రామంలో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ఎక్కడో సుదూర పట్టణాల్లో అందించే ఆరోగ్య సేవలు మన గ్రామంలోనే అందుతాయని చెప్పారు. గతంలో ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే సుదూర పట్టణాలకు వ్యయప్రయాసలతో, డబ్బు ఖర్చు చేసి వెళ్లి వైద్యం చేయించుకోవాల్సి వచ్చేదన్నారు. ఇక నుంచి ఆపని లేకుండా గ్రామంలోనే డాక్టర్ అందుబాటులో ఉంటాడన్నారు. ప్రజలందరూ విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకట సుబ్బారావు, సర్పంచ్ ఎనికపాటి కళ్యాణి, ఎంపీటీసీ సింధూర అజిల్, నాయకులు జీ నాగేశ్వరరావు, పెంట్యాల సుబ్బారావు, కోయి ఖాజారావు, ఎనికపాటి రవి, నాదేండ్ల నరసింహరావు, కే హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగన్న సురక్ష..

మేదరమెట్ల: సమస్యల సత్వర పరిష్కారం కోసమే జగన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని పీ.గుడిపాడు గ్రామంలో నిర్వహించిన జగన్న సురక్షలో 969 పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, జగనన్న సురక్ష కార్యక్రమం పర్యవేక్షణాధికారి సురేంద్రబాబు, మండల అధికారులు, స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని స్థానం



సంక్షేమ పథకాల బుక్‌లెట్ కార్డును అందిస్తున్న చైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): సంక్షేమ పథక సారథిగా రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో పర్యటించారు. ఆయా గృహాల్లోని వారికి ఏయే పథకాల ద్వారా ఎంతెంత లబ్ధి చేకూరిందో తెలిపే పత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఎలా ఉందని ప్రశ్నిస్తూ వారి నుంచి సమాధానాలు రాబట్టారు. మరలా ఇదే ప్రభుత్వం వచ్చేలా దీవించాలని కోరుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తే ఆయన తనయుడు జగన్ మరో రెండడుగులు ముందుకు వేసి, చెసిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేర్చారన్నారు. కరోనా సమయంలోనూ వెనుకడుగు వేయకుండా సంక్షేమ రథాన్ని ముందుకు నడింపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో పర్యటించే సమయంలో ప్రజలు ఆయన గురించి చెప్తున్న మంచి మాటలే అందుకు నిదర్శనమన్నారు. ఎన్నికల్లో ఈ సారీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే గద్దెనెక్కడం ఖాయమని చెప్పారు. టీడీపీ గొంతు చించుకుని ఎన్ని కబుర్లు చెప్పినా వారి మాటలు ఎవరూ వినే పరిస్థితుల్లో లేరన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష హోదాలో ప్రజలకు ఇంకా ఏం చేయాలో చెబితే సరిపోతుందన్నారు. బురదజల్లే పనిని మానుకోవాలన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్న సీఎం జగన్‌ను ఎవరూ ఏం ఏం చేయలేరన్నారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, మండల స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం జరిగే విధంగా కృషిచేస్తాం



బాధితులను పరామర్శిస్తున్న శ్రీనివాసరావు

అద్దంకి రూరల్: కులదూషణకు సంబంధించి కేసు ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు కట్టా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని శింగరకొండపాలెం గ్రామంలోని ఫిర్యాదుదారులను ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా దాడికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కులంపేరుతో దూషించి దాడిచేసి భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తి నుంచి తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదుదారులు కోరగా ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి న్యాయం జరిగేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానికులు ప్రభాకర్‌రావు, జోసఫ్ పాల్గొన్నారు.

పక్కా గృహాలు పూర్తి చేసుకోవాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఏపీఎం

బల్లికురవ: జగనన్న కాలనీల్లో పక్కా గృహాలను పూర్తి చెయ్యాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. మంగళవారం నక్కబొక్కలపాడు గ్రామంలోని జగనన్న కాలనీ, సొంత స్థలాల లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామానికి 43 గృహాలు చేపట్టలేకపోవటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టక పోతే ప్లాట్లు, ఇల్లు రద్దవుతుందన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.8 లక్షలు, డీఆర్‌డీపీ ద్వారా రూ. 35 వేలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ కేపీ ఏపీఎం సురేంద్రబాబు, బీవోపీ పీ. లక్ష్మి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యాబోధనలో మెళుకువలు అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశ్వర్లు

స్వర్ణ (కారంచేడు): ప్రాథమిక స్థాయిలో జరిగే కాంప్లెక్స్ సమావేశాలతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యాబోధనలో మంచి మెళుకువలు సాధించే అవకాశం ఉందని ఎంఈవో మొలబంటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కారంచేడు, చినగంజాం, చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు, ప్రైమరీ ఉపాధ్యాయుల ఉమ్మడి కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సబ్జెక్టు టీచర్ ప్రతి ఒక్క విద్యార్థికి అర్థమయ్యేలా బోధించడం వలన మంచి ఫలితాలు రాబట్టవచ్చన్నారు. బడి బయట పిల్లలుంటే వెంటనే వారి తల్లితండ్రులతో మాట్లాడి బడిలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ ఎంవీ సుబ్బారావు, నాలుగు మండలాల్లోని ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి



వాహనదారులతో మాట్లాడుతున్న ఒన్‌టౌన్ సీఐ మల్లికార్జునరావు

చీరాల అర్బన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఒన్‌టౌన్ సీఐ వి.మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అలానే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. నిర్ణీత వేగంతో వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

దివ్యాంగులకు అన్నవితరణ



దివ్యాంగులకు అన్నదానం చేస్తున్న దాతలు

మార్కాపురం: దివంగత న్యాయవాది లక్కాకుల లక్ష్మీనారాయణ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక స్ఫూర్తి వెల్ఫేర్ దివ్యాంగుల పాఠశాలలోని సుమారు 70 విద్యార్థులకు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏపీపీ ఉమ్మడి రవీంద్రనాథ్, న్యాయవాది బత్తుల వేణు మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో లక్ష్మీనారాయణ పేద ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎల్.సుమంత్‌కుమార్, ప్రణ్యేకుమార్, ఎస్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన అమానుషం



అద్దంకిలో ర్యాలీ చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు



చీరాలలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు

అద్దంకి: సభ్యసమాజం తల దించుకునేలా ఉన్న మణిపూర్ ఘటన అమానుషమని డాక్టర్ యూ దేవపాలన అన్నారు. అద్దంకి పట్టణ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై నిరసన వ్యక్తం చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా దేవపాలన మాట్లాడుతూ కులమతాలు గీసుకున్న గీతల పంజరంలో కట్టుబడను నేను అని జాషువా అన్నమాట నేడు మన పాలకులు గుర్తుంచుకోవాలన్నారు. కులమతాల ఆందోళన అర్పాలే గాని వాటికి ఆజ్యం పోయకూడదన్నారు. తరువాత ప్రజా సంఘాల నాయకుడు మన్నం త్రిమూర్తులు, సీఐటీయూ నాయకుడు గుంజి వెంకట్రావు, పొనకా రామాంజనేయులు, ఉపాధ్యాయుడు నాగార్జున, బుచ్చిబాబు, పూనూరి ఆరోగ్యం, సురేంద్ర, ఆర్టీసీ ఉద్యోగి పీసీహెచ్ కోటయ్య, పీ తిరుపతి రెడ్డి, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల: మణిపూర్ సంఘటనలో ఎన్నో అరాచకశక్తులు చేస్తున్న దుర్మార్గాలను ఖండిస్తూ మంగళవారం చీరాలలోని జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. జర్నలిస్టులు మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా దళితులు, ముస్లిం మైనార్టీ వర్గాలపై దాడులు పెచ్చుమీరాయన్నారు. అరాచకశక్తులు చేస్తున్న దుర్మార్గాలను అందరూ ఖండించాలన్నారు. ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శంకర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో చీరాలలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

నర్సరీలకు లైసెన్సులు తప్పనిసరి



నర్సరీలో రైతులకు సూచనలిస్తున్న హెచ్ఓ హనుమంతనాయక్

మార్టూరు: నర్సరీలు నిర్వహిస్తున్న యాజమాన్యాలు నర్సరీ రిజిస్ట్రేషన్ చట్టం 2010 ప్రకారం తప్పనిసరిగా లైసెన్స్‌లు పొంది ఉండాలని మార్టూరు ఉద్యానవనశాఖాధికారి బీ హనుమంతనాయక్ అన్నారు. మార్టూరు సబ్‌డివిజన్ పరిధిలోని మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు మండలాలను గత 10 రోజులుగా పరిశీలించిన ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గతేడాది మిర్చికి మంచి ధర పలికినందున ప్రస్తుతం రైతులు మేలు రకం మిర్చి నారు కోసం నర్సరీలను సంప్రదిస్తున్నారని చెప్పారు. యాజమాన్యాలు మేలురకం విత్తనాలు, నాణ్యమైన ఎరువులు వినియోగించి రైతులకు నారు పంపిణీ చేయాలన్నారు. రైతులకు అందించే ప్రతి మొక్కకు నర్సరీ రైతులు బిల్లులు, రశీదులు సంబంధిత రైతులకు అందించాలన్నారు. మూడు మండలాల్లో ఇప్పటివరకు 102 ఎకరాలలో సంబంధించి 52 నర్సరీలకు లైసెన్స్‌లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నర్సరీ యజమానులు విధిగా భూసార పరీక్షలు నిర్వహించి నాణ్యమైన నీటిని వినియోగించాలని నాయక్ తెలిపారు.